క్లుప్తంగా

దాతల సహకారం అభినందనీయం

మోటకొండూర్: ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని డీఈఓ సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని చాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దాత గుర్రాల రమేష్ అందించిన సీసీ కెమెరాలు, క్రీడా దుస్తువుల పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల్లో ఎంతో ప్రతిభ దాగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కేతిరెడ్డి రఘురాం రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోర బాలగంగాధర్‌రెడ్డి, పైళ్ల యాదిరెడ్డి, జక్క యాదిరెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్, అబ్రహం, వెంకటేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని వినతి

గుండాల : మోత్కూరును నియోజకవర్గంగా ఏర్పా టు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి, అఖిలపక్షం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. గుండాల, అడ్డగూడూరు, ఆత్మకూరు(ఎం), మోత్కూరు, గుండాల, మోటకొండూర్‌లను కలుపుతూ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బుర్ర శ్రీనివాస్ గౌడ్, పోతరబోయిన సత్యనారాయణ, నర్సయ్య, జహంగీర్, మస్తాన్, లింగస్వామి, మల్లయ్య, భిక్షం, నత్తిబాబు, యాదగిరి పాల్గొన్నారు.

ఎస్ఆర్ రంగనాథన్ జయంతి

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ డిగ్రీకళాశాలలో మంగళవారం గ్రంథాలయ సమాచారశాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్ఆర్. రంగనాథన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్‌రావు, అధ్యాపకులు రాచమల్ల శ్రీను, కృష్ణకౌండిన్య, చినబాబు, వెంకట్‌గౌడ్, కిషన్, బ్రహ్మం, రవీందర్, సునీత, అనిత, రాధిక, కరుణాకర్, అమర్, నరేష్, ఆంజనేయులు, శ్రీనివాసులు, బసవయ్య పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు పంపిణీ

వలిగొండ : మండలంలోని వెల్వర్తిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంగళవారం అదే గ్రామానికి చెందిన బొడ్డు రమణారెడ్డి నోటు పుస్తకాలు క్రీడా దుస్తులు, షూ, ఐడీ కార్డులు, బెల్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉక్కుర్తి స్వామీ, బూడిద పాపయ్య, చెవ్వ వెంకటేశం, కల్కూరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు. శ్రీ వేంకటేశ్వర ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్థానిక అభయ హాస్పిటల్ చైర్మన్ సుంకోజు చంద్రమౌళి సమకూర్చిన క్రీడా దుస్తులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గందమల్ల స్వామి రాజ్, ఉపాధ్యాయులు నాగేందర్, సైదారెడ్డి, గోపి, శ్రీనివాస్, శివాజీ, మల్లేశం, నవీన్ కుమార్, జిలానీ, లింగయ్య, స్వామి, వెంకటేశం, వెంకటేశ్వర్లు, విజయ నిర్మల పాల్గొన్నారు.

ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

భువనగిరి : యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు గ్రామంలోని ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన సదానందం కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా కింద రూ. 2 కోట్లు చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్ర ఆస్పత్రిలో మృత దేహాన్ని సందర్శించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బోలగాని సత్యనారాయణ, కళ్లెం కృష్ణ, ఇమ్రాన్,కల్లెపల్లి మహేందర్ పాల్గొన్నారు.

లోపాలు సరిచేయకపోవడంతోనే ప్రమాదాలు

ఆలేరు : లోపాలను సరిచేయకపోవడమే పెద్దకందుకూరు ప్రీమియం ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ, ఆలేరు పట్టణ అధ్యక్షుడు నందగంగేష్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వడ్డేమాన్ నరేందర్,యువమోర్చా నాయకుడు పాశికంటి సంపత్ అన్నారు. మంగళవారం ఆలేరులో వారు మాట్లాడుతూ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దీంతో కార్మికులు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన సదానందం కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుజ్జ గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. లింక్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యదర్శి లింగస్వామి, ఎంపీఓ నర్సింహ కు సమస్యలు విన్నవించారు. కార్యక్రమంలో గంగదేవి సత్తయ్య, కుకడాల మహేందర్‌రెడ్డి, యాదవరెడ్డి, ఎలిజాల శ్రీను, ఏర్పుల సైదులు, చాడ రాములు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

రామన్నపేట : మండలంలోని మునిపంపుల గ్రామ పరిధిలో ధ్వంసమైన ప్రధాన రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గుంతలమయమైన రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీఓ రవూఫ్‌అలీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తొల్పునూరి శ్రీనివాస్, అండాలు, జితేందర్, శివకుమార్, భిక్షం, చంద్రశేఖర్, శ్రీనివాస్, మైనొద్దీన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

భారీ వర్షం.. ఉప్పొంగిన వాగులు

- నీట మునిగిన పంట పొలాలు
- పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- వరద నుంచి వెళ్లకుండా పోలీసుల బందోబస్తు.. బారికేడ్ల ఏర్పాటు


అడ్డగూడూరు : ధర్మారంలో పంట పొలాల పైనుంచి ప్రవహిస్తున్న వరద

భూదాన్‌పోచంపల్లి : మండలంతో పాటు హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి వరదవచ్చి మూసీలోకి చేరడంతో మంగళవారం జూలూరు, రుద్రవెల్లి గ్రామాల మధ్య గల లో లెవల్ బ్రిడ్జిపై నుంచి మూసీ ఉధృతి కొనసాగింది. దీంతో పోచంపల్లి నుంచి బీబీనగర్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజలు, వాహనాలు మూసీ గుండా వెళ్లకుండా పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేశారు. ప్రజలను అప్రమత్తం చేసేందుకు పోలీసులను నియమించారు. శివారెడ్డిగూడెం, దంతూర్ మధ్యన చిన్నేరు ప్రవహిస్తుండడంతో ఈ మార్గంలో కూడా రాకపోకలు నిలిచిపోయాయి ఇంద్రియాల శివారులో గల కల్వర్టు పైనుంచి రెండు రోజులుగా వరద ఉధృతి కొనసాగుతుంది. పోచంపల్లి, రేవనపల్లి, గౌస్‌కొండ గ్రామాల్లో వరిపొలాలు నీట మునిగాయి. పలు గ్రామాల్లో రోడ్లు ధ్వంసమయ్యాయి.

అడ్డగూడూరు : అడ్డగూడూరు మండలంలో సోమవారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. 93 మిల్లీమీటర్ల వర్షం కురవడంతో వాగులు పొంగిపొర్లి చెరువులు, కుంటల్లో నీరు చేరాయి. మండలంలోని ధర్మారం, లక్ష్మీదేవికాల్వ, కోటమర్తి, అడ్డగూడూరు గ్రామాల్లో పత్తి, కంది పంటల్లో వర్షం నీరు నిలిచింది. వరి చేలు నీట మునిగాయి. బొడ్డుగూడెం-అడ్డగూడూరు, గోవిందాపురం - మానాయికుంట గ్రామాల మధ్యన గల లోలెవల్ బ్రిడ్జి వద్ద నక్కలవాగు ఉధృతంగా ప్రవహించడంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో అధికారులు, పోలీసులు వాగు వద్ద పర్యవేక్షణ చేశారు. మానాయికుంట-గురజాల గ్రామాల మధ్యన మూసీ వాగు ఉధృతంగా ప్రవహించడంతో మానాయికుంట వైకుంఠధామం నీట మునిగింది.

చెక్ డ్యామ్ పరిశీలన

మండలంలోని ధర్మారం గ్రామం శివారులోని బిక్కేరు వాగుపై నిర్మించిన చెక్ డ్యామ్ నిండి అలుగుపోస్తోంది. మంగళవారం ఎమ్మెల్యే మందు సామేలు చెక్ డ్యామ్‌ను పరిశీలించి మాట్లాడారు. బిక్కేరు వాగుపై రూ.32 కోట్లతో ఆరు చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు పూర్తి చేశామన్నారు.

మోత్కూరు : ఇటీవల కురిసిన వర్షాలతో మండలంలోని బిక్కేరు, మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. బిక్కేరు వాగుపై మోత్కూరు మండలంలోని సదర్శాపురం వద్ద నిర్మించిన చెక్ డ్యామ్‌లు అలుగుపోస్తూ జలకళను సంతరించుకున్నాయి.


భూదాన్‌పోచంపల్లి : శివారెడ్డిగూడెం- దంతూర్ మధ్య ప్రవహిస్తున్న చిన్నేరు


మోత్కూరు : అలుగుపోస్తున్న సదర్శాపురం చెక్‌డ్యామ్


అడ్డగూడూరులో పత్తి చేనులో నిలిచిన వర్షపు నీరు


భూదాన్‌పోచంపల్లి : గౌస్‌కొండలో నీట మునిగిన వరిపొలం


పోచంపల్లి చెరువు శిఖంలో మునిగిన పొలం

పశువులకు సకాలంలో వైద్యం అందించాలి

ఆలేరురూరల్: పశువులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని వెటర్నరీ హెల్త్ సెంటర్‌ని ఆయన తనిఖీ చేశారు. హెల్త్ సెంటర్‌లో ఎంత మంది సిబ్బంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అటెండెన్స్, మెడిసిన్స్ స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి పిచ్చిమొక్కలు, చెత్త ఉండడంతో వెంటనే శుభ్రం చేయించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఆలేరు పట్టణంలో మైనారిటీ వెల్ఫేర్ స్కూల్, కాలేజీని తనిఖీ చేశారు. వంట గది, వంట సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. గత సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా అత్యధిక మార్కులు సాధించిన టెన్త్ క్లాస్ విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తామని తెలిపారు. ఆయన వెంట పలువురు అధికారులు తదితరులు ఉన్నారు.


వెటర్నరీ హెల్త్ సెంటర్ రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలి

భువనగిరి : నూతన విద్యా విధానాన్ని రద్దు చేసి శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కల్లూరి మల్లేశం అన్నారు. మంగళవారం పట్టణంలో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగుతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. నూతన విద్యా విధానం అమలైతే బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువులకు దూరమవుతారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైన్స్ రంగాన్ని అభివృద్ధి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థులపై మతతత్వ భావాలను పెంచే విధంగా చూస్తుందన్నారు. అంతకు ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి వనం రాజు, జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, ఉపాధ్యక్షులు వేమల నాగరాజు, ఈర్ల రాహుల్, శ్రీనివాస్, నేహాల్, ఉదయ్, కార్తీక్, భవానీ, శంకర్, గాయత్రి, మహేష్, సతీష్, కీర్తన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కల్లూరి మల్లేశం

ఐక్యతతో హక్కులు సాధించుకోవాలి

భువనగిరి : ఐక్యతతో తమ హక్కులు సాధించుకోవాలని టీజీఎస్‌పీడీసీఎల్ కంపెనీ అధ్యక్ష, కార్యదర్శులు ఆనందబాబు, బీచుపల్లి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా సర్వసభ్య సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల పై జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం తెలంగాణ విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ జిల్లా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా దొడ్డి యాదగిరి, కార్యదర్శి బోయ మల్లేష్, కార్య నిర్వాహక అధ్యక్షుడిగా గుగులోతు లుంబానాయక్, ఉపాధ్యక్షుడిగా యాట స్వరూప, కోశాధికారిగా వంగాల మల్లేష్, సంయుక్త కార్యదర్శిగా భూక్యా సుదర్శన నాయక్‌లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో నాయకులు నర్సింహ, శ్రీకాంత్, శ్రీనివాస్, రాజేశ్వర్, జానకీరాములు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు కృషి

ఆత్మకూరు(ఎం) : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. తన కూతురు చింతపండు సక్షాల్ పటేల్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు షూ పంపిణీ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం చేశారు. ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీఈఓ సత్యనారాయణ, తెలంగాణ బీసీ పొలిటికల్ జేఏసీ కోఆర్డినేషన్ కమిటి చైర్మన్ సూదగాని హరిశంకర్ , ఏఎసీపీ చైర్మన్ సుగుణమ్మ, తహసీల్దార్ వి. లావణ్య, మాజీ జెడ్పీటీసీ పి. పూర్ణచందర్ రాజు, మాజీ సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, బీసు చందర్ గౌడ్, బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, మురళీకృష్ణ, మజ్జిగ నరేష్, మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.


విద్యార్థులకు షూ పంపిణీ చేసి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

విద్యార్థులు ఇష్టపడి చదవాలి : డీఈఓ

ఆలేరు: విద్యార్థులు ఇష్టపడి చదవాలని డీఈఓ కందుల సత్యనారాయణ అన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కుమార్తె చింతపండు సక్షాల్ పటేల్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు షూ పంపిణీ చేశారు. అనంతరం ఒక్క రోజు కూడా గైర్హాజరు కాకుండా స్కూల్‌కు వచ్చిన ఆలేరు ప్రభుత్వ బాలికల, బాలుర పాఠశాలలకు చెందిన నలుగురు విద్యార్థినులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎర్రలక్ష్మి, హెచ్ఎంలు దాసరి మంజుల, సత్యవతి, వెంకటయ్య, బీసీ రాజకీయ జేఏసీ కోఆర్డినేటర్ బందారపు నర్సయ్యగౌడ్, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

పీఎం నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దహనం

భువనగిరిటౌన్ : ఢిల్లీలో ఇండియా కూటమి ఎంపీలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పీఎం నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్‌చిస్తీ, టీపీసీసీ ప్రతినిధులు పోత్నక్ ప్రమోద్‌కుమార్, బర్రె జహంగీర్ , మున్సిపల్ మాజీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, అతహర్, పిట్టల బాలరాజు, సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


భువనగిరిటౌన్ : పీఎం నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఓట్ల తొలగింపుపై నిరసన

వలిగొండ : బీహార్ రాష్ట్రంలో ఓట్ల తొలగింపును నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం మెయిన్ రోడ్డుపై నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, నాయకులు మెరుగు వెంకటేశం, దుబ్బ లింగం, గర్దాసు నరసింహ, నానాచర్ల రమేష్, కొండూరు సత్తయ్య, వేముల లక్ష్మయ్య,శీలం ఇందిర, దుబ్బ లత, యాదగిరి, దుమ్ము స్వామి, రవి, మొగిలిపాక యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న కేంద్రం

ఆలేరురూరల్ : రాజ్యాంగ హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని సీపీఎం మండల అధ్యక్షుడు దూపటి వెంకటేష్ అన్నారు. బీహార్ రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల కమిషన్ లక్షలాది ఓట్లను తొలగించడాన్ని నిరసిస్తూ మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు దూపటి వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఎక్బాల్ మొరిగాడి రమేష్, జూకంటి పౌల్, సుదగాని సత్యరాజయ్య, వడ్డెమాను బాలరాజు, గణేష్, గణేష్, మల్లేశం, కాసుల నరేష్, మద్దెల కుమార్, యాదగిరి, దాసు, ప్రసాద్, అఖిల్, రాజు, సిద్దులు, రాజు పాల్గొన్నారు.

ఈదుల వాగుపై బ్రిడ్జి నిర్మించాలి

వలిగొండ : మండలంలోని వర్కట్‌పల్లి- నేలపట్ల గ్రామాల మధ్యన గల ఈదుల వాగుపై బ్రిడ్జి నిర్మించాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. మంగళవారం ఈదుల వాగువద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, రవీందర్ రెడ్డి, చేగురి నరసింహ, లక్ష్మయ్య, కిష్టయ్య, బక్కయ్య, అంజయ్య పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేటలో కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్‌రెడ్డి సహకారంతో మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లెల పర్వతాలు, సూదగాని లింగయ్య, కర్రె అయిలయ్య, దుంప పరుశరాములు, గందమల్ల శివశంకర్, జోగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జానపద జాతరను జయప్రదం చేయాలి

రామన్నపేట : ఈ నెల 20, 21 తేదీల్లో రామన్నపేటలో నిర్వహించనున్న జానపద సాంస్కృతిక జాతరను జయప్రదం చేయాలని ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు గంటిపాక శివకుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని ఎన్నారం గ్రామంలో కళాకారుల బృందంతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు గంటిపాక శ్రీకృష్ణ, దేశపాక నరేష్, ప్రవీన్, భిక్షం, గణేష్, తుర్కపల్లి నరేష్, మజ్జూరి సాయికుమార్, బూడిద ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా హనుమంతు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్. లింగయ్య పీసీఆర్ రాచకొండకు బదిలీ అయ్యారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఆలేరు : మండలంలోని కాచారం గ్రామానికి చెందిన ఎగ్గిడి సంపత్,మాధవిల గొర్రెలు ఇటీవల కుక్కల దాడిలో గొర్రెలు మృతి చెందాయి. బాధిత కుటుంబాన్ని మంగళవారం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. కురమ సంఘం నుంచి రూ.1లక్ష ఆర్థిక సాయం చెక్కును అందజేశారు బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతోపాటు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, పార్టీ నాయకులు ఉన్నారు.

రాష్ట్ర మహా సభల పోస్టర్ ఆవిష్కరణ

ఆలేరు : సీపీఐ రాష్ట్ర మహా సభల పోస్టర్‌ను మంగళవారం ఆలేరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కనకయ్య,జానమ్మ,ప్రవీణ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

భువనగిరి : ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌రెడ్డి అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మంగళవారం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక హైదరాబాద్ చౌరస్తా వద్ద వీర సావర్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, యువకులు దేశ భక్తులుగా మారాలన్నారు. దేశ ద్రోహులను తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, కానుకుంట్ల రమేష్,సంతోష్, స్వామి, రామెహ్మన్‌రావు, కపిల్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి, దేశ ఔన్నత్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మేకల రవీందర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లెకాడి బస్వయ్య, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, చేనేత సెల్ జిల్లా కన్వీనర్ గంజి బస్వలింగం, మండల ఉపాధ్యక్షుడు సుర్వి శ్రీనివాస్‌గౌడ్, బోదాసు మల్లేష్, ప్రధానకార్యదర్శులు ముద్దం హరీష్, గంగాదేవి విజయ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు చంద్రవాస్ యాదవ్, బైరు వెంకటేశ్, సీత లక్ష్మయ్య, సత్యనారాయణ, శంకర్, శ్రీకాంత్, దామోదర్‌రెడ్డి, శ్రీశైలం, రమేశ్, లింగయ్య, రాకేశ్, గణేశ్, సాయికిరణ్, వెంకటస్వామి, విజయ్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.


బొమ్మలరామారం : తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు, విద్యార్థులు

తుర్కపల్లి : మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, భిక్షపతి,గుగులోతు మోహన్ నాయక్, బానోత్ శత్రునాయక్, నరేందర్ నాయక్, చాంద్‌పాషా, నరసింహ యాదవ్, కనకయ్య, అకుల బాస్కర్, వేణు, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి జాతీయ జెండా ర్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు మేకల రమేష్, కన్వీనర్ బూరెల శ్రీనివాస్, నాయకులు దాచపల్లి శ్రీనివాస్, కుమ్మరి లక్ష్మణ్, పుట్ట వీరయ్య, మెండు భగవాన్‌రెడ్డి. బొంగోని నర్సయ్య, నవీన్, శ్రీశైలం, రమేష్, నాగేష్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం హర్ ఘర్ తిరంగా యాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సురకంటి రంగారెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, నాయకులు పీసరి తిరుమలరెడ్డి, తండ కృష్ణగౌడ్, చిర్ర రవీందర్, గాజుల బాలరాజు, అనంతుల పాండురంగారెడ్డి, బాల్ద నర్సింహులు, గాజుల ప్రవీణ్, మల్గ అశోక్, పల్లా జితేందర్‌రెడ్డి, నరేష్, సుల్తాన్ మహేందర్, జివిలికపల్లి శ్రీను, కృష్ణ, రేగు ఇస్తారి, శ్రీకాంత్, సోమశేఖర్, జస్వంత్ ఉన్నారు.

బొమ్మలరామారం : దేశభక్తిని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా యోజన లక్ష్యం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దాసరి మల్లేశం అన్నారు.మండల కేంద్రంలో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన హర ఘర్ తిరంగా యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తిరంగ యాత్ర జిల్లా 4న్‌చార్జ్ సుర్వి శ్రీనివాస్, రంగా రామాగౌడ్, ఫక్కీరు రాజేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వినోద్ నాయక్, రవీందర్ రెడ్డి, గుర్రం ప్రవీణ్ రెడ్డి, గోపాల్ గౌడ్, రవిశంకర్, చీర గణేష్, మహేష్ గౌడ్,జూపల్లి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాం ఏచూరి జయంతి

భువనగిరిటౌన్ : పట్టణంలోని సుందరయ్య భవన్‌లో మంగళవారం సీతారాం ఏచూరి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాలరాజుగౌడ్, కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, వనం రాజు,ఎదునూరి మల్లేశం, అన్నం పట్ల కష్ణ ,కొండమడుగు నాగమణి, మాటూరి కవిత, అంజయ్య, కొండ అశోక్ , ఎండీ సలీం, గడ్డం ఈశ్వర్ పాల్గొన్నారు.


భువనగిరిటౌన్ : నివాళులర్పిస్తున్న నాయకులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో మంగళవారం సీతారాం ఏచూరి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, తుమ్మల సత్యనారాయణరెడ్డి, నాయిని పుల్లారెడ్డి, జోగు నారాయణ, మారుపాక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం దివంగత సీతారాం ఏచూరి జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి.పాష, గంగదేవి సైదులు, రాగీరు కిష్టయ్య, గోశిక కరుణాకర్, బొడ్డు అంజిరెడ్డి, యాదయ్య, మల్లేశం, శ్రీశైలం, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.


ఆలేరు : పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో సీతారాం ఏచూరి జయంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, నాయకులు సూదగాని సత్యరాజయ్య, జూకంటి పౌలు, తులసయ్య పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై పోరాటం సాగిస్తాం

భువనగిరిటౌన్ : విద్యారంగ సమస్యలపై పోరాటాలు సాగిస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం కార్యాలయం ఎదుట సంఘం జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చిప్పలపల్లి వంశీ, కుమార్ బన్నీ, మహేష్, రాజు, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతామని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతికుమార్ అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని కేఆర్ భవన్‌లో మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు రాంపాక చందు, నాయకులు నరేష్, బన్ని, సోను, సరిత, పెండెం వెంకటేశ్వర్లు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు

భువనగిరిటౌన్ : పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించా లని డిమాండ్ చేస్తూ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల పేర్లను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మహిళా రాష్ట్ర కన్వీనర్ పొట్ట యాదమ్మ, కల్లూరు మల్లేశం, వందల భిక్షం, గడ్డం ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు గణితంపై భయం పోగొట్టాలి

యాదగిరిగుట్ట రూరల్ : విద్యార్థులకు గణితంపై భయం పోగొట్టాలని రాజాపేట, ఆలేరు ఎంఈఓలు చందా రమేష్, లక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని గౌరాయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత అవధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణితం మీద ఎలాంటి భయం లేకుండా చేయడానికి ఈ అవధాన కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థిని పల్లవి గణిత అవధానం చేసింది. అనంతరం ఆమెను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరారెడ్డి, పల్లవి, సుధాకర్, అఖిల, లక్ష్మి, సత్యనారాయణ, సుధాకర్‌రెడ్డి, సుందరమ్మ, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.